Assemblies Of the Living Elohim (1. Tim 3:15) India presents..........

ప్రేమను వృద్ధిచేయగోరువాడు తప్పితములు దాచి పెట్టును. సామెతలు 17:9

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-
To:

VOLUME :13 | ELUL-BUL 5772 (SEPT-OCT-2011) | PAGES:4 | ISSUE 159

**హెచ్చరిక : - ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# పర్ణశాలల పండుగ

పరమతండ్రి తన పిల్లల సంతోషార్ధ నిమిత్తం పండుగలను ఏర్పాటు చేసాడు. ఆదాము నుండి మోషే వరకూ ఒకరకంగా నడిపించిన పరమతండ్రి, మోషే నుండి జానాంగాన్కి నియమ నిబంధనలు ఏర్పాటు చేసి, అందులో ఒక భాగంగా పండుగలను ఏర్పాటు చేసియున్నాడు. వాటిని మనం లేవీ 23 వ అద్యాయంలో చదువ గలము. అటులనే యోబు 24:1 లో కుడా చదివితే మనకు అర్ధం కాగలదు.

పండుగలు అనగానే సాతాను బోధకులకు చాలా కలవరం వచ్చేస్తుంది. పండుగలు ఇశ్రాయేలీయులకే యిచ్చాడు. గాని మనకు కాదని కొందరు, క్రొత్తనిబంధనలో అసలు పండుగలే లేవని మరి కొందరు అబద్దబోధలు చేస్తున్నారు. ఆవిధంగా క్రైస్తవులు దారి తప్పిపోయి పైగా వారేదో గొప్ప సత్యములో ఉన్నట్లు లేక వాక్య ప్రకారం నడుస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కాని అది 100% అబద్ధమైయున్నది.

ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకూ పరిశుద్ధ గ్రంథం మానవుడు పుట్టిన నాటి నుండి మానవుడు అంతం అయ్యేవరకూ ఎలా నడవాలో మొ॥గు నియములు/ నియామక కాలములు అందులో పరమతండ్రి వ్రాయించాడు. మోషే ద్వారా పరమ తండ్రి ఇశ్రాయేలీయులకు యిచ్చినవి 613 ఆజ్ఞలు అందులో చేయవలసినవి 365, చేయకూడనివి 248. ఇవి బైబిలు చదువుతున్న వ్యక్తులు గుర్తు పెట్టుకొవలసినవి. ముఖ్యంగా బోధకులు విశ్వాసులకు బోధించవలసినవి. ఇవి మానేసి బోధకులు సోది చెప్పడం నేర్చుకున్నారు. విశ్వాసులు కూడా వాళ్ళ సోదెకు అలవాటు పడి సత్యమును గ్రహింపక అబద్ధములో జీవిస్తున్నారు.

పాత నిబంధన వేరు- క్రొత్త నిబంధన వేరు అనడం చాలా పరిపాటి అయ్యింది. కాని దానికీ-దీనికీ ఉన్న వ్యత్యాసము/ బేధము ఏమిటి? అనేది అసలు క్రైస్తవ బోధకులకు గాని, విశ్వాసులకు గాని తెలియదనే చెప్పవచ్చును. మనం ఏదైనా చెపితే అదిపాత నిబంధన అని వెంటనే అనేస్తారు. కాని చాలా వరకూ క్రైస్తవులు వాళ్ళకు తెలియకుండానే పాతనిబంధనలోని నియమములు పాటిస్తున్నారు. కొన్నిటి దగ్గరే వీరు పాతనిబంధన అంటారు గాని అన్నిటి దగ్గర అనలేరు.

వారానికి ఎన్ని రోజులు? అని నేను ఒకతడ్ని అడిగాను అతడు వెంటనే ఏడురోజులు అన్నాడు. అది పాతనిబంధన క్రొత్తనిబంధన ప్రకారం చెప్పు అన్నాను. గాడిలోపడి ఆలోచించడం మొదలు పెట్టాడు. అదే విధంగా సం॥రానికి ఎన్ని నెలలు అని అడిగితే 12 నెలలు అని చెప్పాడు. అది పాతనిబంధన క్రొత్తనిబంధన ప్రకారం చెప్పు అన్నాను. అప్పుడు అతను వివేకంగా ఆలోచించి బ్రదర్, పరమతండ్రి ఆల్‌రడీ అన్ని అన్న బైబిల్లో వ్రాయించాడు గాదా! మరలా వాటినన్నిటినీ క్రొత్తనిబంధనలో వ్రాయించడం ఎందుకు? వాటినే మనం అనుసరించుకుంటూ వెళ్ళిపోతున్నాము అన్నాడు. అలా అనేకమైన విషయాలు మనకి తెలియకుండానే పాతనిబంధనలో ఇశ్రాయేలీయులకి చెప్పినవి మనము చేస్తున్నాము. వాస్తవముగా అవి ఇశ్రాయేలీయులకే చెప్పినవి కావు. అన్యులైన మనకూ అవి వర్తిస్తున్నవి. ఇశ్రాయేలీయులకూ-అన్యులకూ ఒకేకట్టడ (సంఖ్య 15:14-16, 29,31).

పరమతండ్రి చెప్పిన లేక చేసిన వాటికి డూప్లికేట్స్ తయారుచేయడంలో సాతాను చాలా అనుభవశాలి. సాతాను ఎంత సేపూ కాపీచేయడమే గాని స్వంతంగా వాడుచేసేది ఏమిలేదు. పరమతండ్రి ఆదాము-హవ్వలను తయారుచేసాడు. సాతాను కూడా ఇంకో ఆదాము- హవ్వలను తయారుచేయవచ్చుగాదా! కాని అలాచేయలేదు. పరమతండ్రి చేసిన వారిని చెడపడాన్కిచూసాడు. అటులనే అన్నీవాడు చేస్తున్నాడు. అది పరమతండ్రి బిడ్డలు మాత్రమే గ్రహిస్తున్నారు. సాతాను సేవకులైన క్రైస్తవ బోధకులుకి యివి తెలియడంలేదు. క్రైస్తవ బోధకులు అంధత్వంలో మొత్తబడి సత్యమును ఎరుగక గ్రహింపక ఉన్నారు.

ఒక పెద్ద క్రైస్తవ బోధకుడ్ని అడిగాను: వాక్యప్రకారం పనిచేసే దినాలు ఎన్ని? పరమతండ్రిని ఆరాధించేదినం ఏది? - ఆరుదినములు పని చెయ్యాలి, ఏడవదినం ఆయనను ఆరాదించాలి అన్నాడు. ఏ ఆరు దినములు పని చెయ్యాలి? అని అడిగితే: సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని పనిచేసేదినములు అన్నాడు. అలాగని నాకు వాక్యంలో చూపించు అన్నాను. వాక్యంలో నాకు తెలియదుగాని బైబిల్లో అలావుంది అన్నాడు. అప్పుడు నేనన్నాను: చూడండి. పరమతండ్రి ఆరుదినములు పనిచేసి ఏడవదినమున విశ్రమించాడని ఆదికాండంలో ఉంది. ఆరుదినములు పనిచేయమని ఏడవదినమున విశ్రమించమని ఆయన ఇచ్చిన పది ఆజ్ఞలలో ఉంది నిర్గమ 20:9,11, ద్వితీ 5:13,14. లేవీ 23:3. ఇది పరమతండ్రి సకల ప్రజలకు యిచ్చిన నియమము/ నియామక కాలము. నియమములు/నియామక కాలములు పరమతండ్రిని ఎరిగిన వారికే తెలుస్తాయి యోబు 24:1. నియమ నియామక కాలములన్నీ లేవీ 23వ అద్యాయంలో చెప్పబడినవి. ఇవి మనవి అర్ధం కావాలంటే **"బైబిలు క్యాలెండరు"** అంటే పరమ తండ్రి చెప్పిన/ సూచించిన కాలములను తెలిపే క్యాలెండరు మనకి తెలియాలి. మనం కాలములు, సూచనలు, ఋతువులు తెలుసుకోవడాన్కి క్యాలెండరును ఉపయోగిస్తున్నాము కాని అది పరమ తండ్రి చెప్పిన క్యాలెండరు కాదు. సాతానుడు ప్రపంచానికి యిచ్చిన డూప్లికేట్ క్యాలెండరు. అందులో పరమ తండ్రి యిచ్చిన నియమ/నియామక కాలములు లేవు, ఉండవు. గనుక ముందు బైబిల్లో గల క్యాలెండరును పరిశీలించాలి.

**ఇది పరమ తండ్రి యిచ్చిన బైబిల్ క్యాలెండరు.**

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్సు | ప్రపంచ క్యాలెండర్ |
|---|---|---|---|
| నీసాన్/అబీబ్ | 30 | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| జీఫ్/ఇయ్యార్ | 29 | 1రాజులు 6:1 | ఏప్రిల్-మే |
| సీవాన్ | 30 | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| తమ్మూజ్ | 29 | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| ఆవ్ | 30 | యిర్మీయా 52:12 | జూలై-ఆగస్ట్ |
| ఏలూల్ | 29 | నెహెమ్యా 6:15 | ఆగస్ట్-సెప్టెంబర్ |
| ఏతనీమ్/టిష్రీ | 30 | 1రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| బూల్/మార్హెసెవాన్ | 29 | 1రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| కిస్లేవ్ | 30 | జెకర్యా 1:7 | నవంబర్-డిసెంబర్ |
| టెబెత్ | 29 | ఎస్తేరు 2:16 | డిసెంబర్-జనవరి |
| శెబాట్ | 30 | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| ఆదార్ | 29 | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

ఈ క్యాలెండరును అనుసరించి బైబిలు చదివితే ఎప్పుడెప్పుడు బైబిలు పండుగలు వస్తాయో మనకు చాలా తేలికగా అర్ధం అయ్యిపోతుంది.

**యావె యొక్క నియామక కాలములు : (లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1)**

| | | | |
|---|---|---|---|
| 1. | వారపు విశ్రాంతి దినము | ఏడవ దినము | లేవీ 23:3 |
| 2. | పస్కా పండుగ | 1 నెల 14వ తేదీ | లేవీ 23:5 |
| 3. | పులియని రొట్టెల పండుగ | 1నెల 15-21 | లేవీ 23:6-8 |
| 4. | వారముల పండుగ | 3వ నెలలో ఒకరోజు | లేవీ 23:9-22 |
| 5. | జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ | 7వనెల 1వ తేదీ | లేవీ 23:23-25 |
| 6. | పాపప్రాయశ్చితార్ధ దినము | 7వనెల 10వ తేదీ | లేవీ 23:26-32 |
| 7. | పర్ణశాల పండుగ | 7వ నెల 15-21 | లేవీ 23:33-44 |
| 8. | అంత్యమహాదినము | 7వ నెల 22వ తేదీ | లేవీ 23:36 |

ఇది అర్ధం అయ్యిపోగానే మనకి బైబిల్‌లైన్ తెలిసిపోతుంది. పస్కా పండుగ అంటే ఏమిటో? పెంతెకోస్తు పండుగ అంటే ఏమిటో? పర్ణశాలల పండుగ ఏమిటో అర్ధం అయ్యింది గదా! అవి ఎప్పుడెప్పుడు వస్తాయో మనకి తెలిస్తే, అబద్దబోధకులు ఆచరిస్తున్న, లేక ఆచరించమంటున్న పర్ణశాలల పండుగ/ గుడారముల పండుగల యొక్క తప్పుడు తేదీలు కూడా మనకి అర్ధం అవుతాయి.

**- ఇప్పుడు పనిచేసే ఆరుదినముల సంగతి చూద్దాం!** బైబిలు ప్రకారంగా (లేవీ 23:3, నిర్గమ 20:9,11, ద్వితీ 5:13,14) పనిచేయు దినములు:

1. వరోజు (ఆదివారం)
2. వరోజు (సోమవారం)
3. వరోజు (మంగళవారం)
4. వరోజు (బుధవారం)
5. వరోజు (గురువారం)
6. వరోజు (శుక్రవారం)

పని చేయవలసిన దినములు. ఆరాధించవలసిన 7వ దినము శనివారము అదే షబ్బాత్ దినము / విశ్రాంతి దినము. అందుకే యెహెజ్కేలు 46:1 ఏమి చెప్తుందో ఒకసారి చూద్దామా! సర్వాధికారియైన యావె సెలవిచ్చున దేమనగా - తూర్పు తట్టు చూచు లోపటి ఆవరణపు గుమ్మము, **పనిచేయు ఆరుదినములు మూయబడియుండి,** విశ్రాంతిదినమునను నెలల ఆరంభదినమునను తీయబడియుండవలెను.

**ఇక్కడ పనిచేయు ఆరుదినములు అంటే :** ఆది,సోమ,మంగళ,బుధ,గురు,శుక్ర వారములు అని అర్ధం అవుతుంది.

విశ్రాంతిదినమున, నెలల ఆరంభదినమున, నియామక కాలములలోన మాత్రమే పరమ తండ్రిని **ఆరాధింపవలెనని** వాక్యము ఖండితంగా బోధిస్తున్నది:

యెహెజ్కేలు 46:2 — అతడు గుమ్మము దగ్గర నిలువబడి **ఆరాధన** చేసిన...

యెహెజ్కేలు 46:3 — మరియు విశ్రాంతిదినములోను, నెలఆరంభదినములలోను దేశజనులు ఆ తలుపు దగ్గర నిలువబడి యావెకు **ఆరాధన** చేయవలెను.

యెహెజ్కేలు 46:9 — అయితే దేశజనులు నియామకకాలముల యందు యావె సన్నిధిని **ఆరాధన** చేయుటకై వచ్చునపుడు. కాబట్టి ఆరాధన చేయడాన్కి పరమ తండ్రి విశ్రాంతి దినములను, నెలల ఆరంభదినములను, నియామకకాలములను ఇచ్చాడు. అప్పుడు మాత్రమే ఆయనను **ఆరాధించాలి.** అని చెప్పేసరికి క్రైస్తవ పాస్టరు గార్కి కంగారు వచ్చేసి :

-బ్రదర్, మీరు చెప్పింది కరక్టేనండి. కాని అది పాతనిబంధన ఆరాధనకి సంబందించినది. క్రొత్తనిబంధనలో ఆదివారమే విశ్రాంతిదినం అన్నాడు. క్రొత్త నిబంధన ప్రకారంగా ఆదివారం ఆరాధనదినం, పునరుత్థానదినం, అంటూ ఏవేవో సాకులు చెప్పడం ప్రారంభించాడు. దానికి కూడా బైబిలే వివరణ ఇస్తుంది. చూడండి.

**విశ్రాంతిదినం** — 7వ దినమే (శనివారమే) గాని ఆదివారం కాదు.

**మత్తయి 28:1** — **విశ్రాంతిదినము గడిచిపోయిన తరువాత ఆదివారమున,** (ఆదివారం వారంలో మొదటి రోజు)

-పునరుత్థాన దినం సంగతి కూడా చూద్దాం. మెస్సీయ పస్కాపశువుగా బైబిలు మొదటి నెలయైన ఆబీబ్/నీసాన్ 14వ తేదిన చనిపోయి (లేవీ 23:5, సంఖ్యా 28:16, 1కొరిందీ 5:7) యోనా ప్రవచనమును అనుసరించి (యోనా 1:17-మత్తయి 12:40) మూడు రాత్రుళ్ళు-మూడు పగళ్ళు భూగర్భంలో ఉండి నీసాన్ 17వ తేదీన సమాధి నుండి లేచి పునరుత్థానుడయ్యాడు. గనుక నీసాన్ 17వ తేదీ ఆయన పునరుత్థాన దినము. బైబిలు తేదీ చెప్తుంటే సాతాను బోధకులు వారమును చూపిస్తున్నారు. గనుక ఈ మోసమును కూడా సత్యాన్వేషులైన విశ్వాసులు గ్రహించాలి.

పాతనిబంధన ప్రకారం ఆదివారం పనిచేయవలసిన రోజే గాని క్రొత్తనిబంధన ప్రకారం కాదు అన్నాడు. అతను చెప్పిన దానికి వాక్య ఆధారం ఏమిలేదు. కానిబైబిల్లో క్రొత్తనిబంధన ప్రకారం కూడా ఆదివారం పనిచేయవలసిన దినమే చూడండి ఈ వాక్యం:

**లూకా: 13:10,17.** విశ్రాంతిదినమున ఆయన యొకసమాజమందిరములో బోధించుచున్నపుడు... 14, యషువ విశ్రాంతి దినమున స్వస్థపరచినందున ఆసమాజమందిరపు అధికారి కోపముతో మండిపడి, జనసమూహమును చూచి-**పనిచేయదగిన ఆరుదినములు కలవు** గనుక ఆదినములలోనే వచ్చి స్వస్థత పొందుడి. విశ్రాంతి దినమందు రావద్దని చెప్పెను.

ఇక్కడ పనిచేయదగిన ఆరుదినములు ఏమిటి? విశ్రాంతిదినము ఏమిటి? పిచ్చి క్రైస్తవ బోధకుల్లారా! అర్ధం కావడం లేదా?

- పరమతండ్రి పా॥నిబంధనలో సూర్యుడ్ని తూర్పున ఉదయించమని చెప్పి, క్రొత్తనిబంధనలో పడమటన ఉదయించమన్నాడా?
- పా॥ని లో ఈమె నీకు తల్లి అవుతాది అనిచెప్పి, క్రొత్త నిబంధనలో ఈమె నీకు భార్య అవుతాదని చెప్పాడా?
- పా॥నిలో వారమునకు 7 రోజులని, సం॥రానికి 12 నెలలు అని చెప్పి, క్రొ॥నిలో వారమునకు 10 రోజులు సం॥రానికి 20 నెలలు అని చెప్పాడా?

- పా॥నిలో పురుటాలికి యిచ్చిన విధులు (లేవీ12వ అధ్యాయం) క్రొ॥నిలో మీరు పాటించడంలేదా?
- పా॥నిలో దశమభాగములు, కానుకలు యిచ్చిన తండ్రి కొ॥నిలో వాటిని తీసుకోవద్దని చెప్పాడా?
- పా॥నిలో మానవుల కొరకై యిచ్చిన 613 ఆజ్ఞలలో ఎన్నిమీరు ఆచరిస్తున్నారో తెలుసుకోవాలంటే తప్పక మీరు 613 ఆజ్ఞలు మీరు చదవాలి. విశ్వాసులకు చదివి వినిపించాలి.
- పా॥నిలో విడాకులు తీసుకోకుండా వేరే పెళ్ళి చేసుకోవద్దని చెప్పిన పరమతండ్రి, క్రొ॥నిలో విడాకులు యివ్వకుండానే వేరొక పెళ్ళి చేసుకోవచ్చని చెప్పాడా?
- పా॥నిలో పందిమాంసం తినవద్దని చెప్పిన పరమతండ్రి, క్రొ॥నిలో పందిమాంసం తినమని చెప్పాడా?
- పా॥నిలో యిచ్చిన వావివరుసలు క్రొ॥నిలో లేవని చెప్పాడా?

### పా॥ని-క్రొ॥నిలో పనిచేయు ఆరుదినములు

| పా॥నిలో (యెహె 46:1) | క్రొ॥నిలో (లూకా 13:10గీ17) |
|---|---|
| **పనిచేయు ఆరుదినములు**<br>1. మొదటి దినము (ఆదివారం)<br>2. రెండవ దినము (సోమవారం)<br>3. మూడవ దినము (మంగళవారం)<br>4. నాల్గవ దినము (బుధవారం)<br>5. ఐదవ దినము (గురువారం)<br>6. ఆరవ దినము (శుక్రవారం)<br>విశ్రాంతిదినము/ఆరాధన దినము.<br><br>వారమునకు 7 దినములు | **పనిచేయు ఆరుదినములు**<br>– ఆదివారం కాదా ?<br>– సోమవారం కాదా ?<br>– మంగళవారం కాదా ?<br>– బుధవారం కాదా ?<br>– గురువారం కాదా ?<br>– శుక్రవారం కాదా ?<br>విశ్రాంతిదినము/ఆరాధన దినము.<br><br>– వారమునకు 7 దినములు కావా? |
| సం॥రానికి 12 నెలలు | – సం॥రానికి 12 నెలలు కావా? |
| వావివరుసలు | – వావివరుసలు లేవా? |
| పరిత్యాగ పత్రిక | – పరిత్యాగ పత్రిక లేదా? |
| దశమభాగములు/కానుకలు | – దశమభాగములు/కానుకలు లేవా? |
| పస్కా | – పస్కా లేదా? |
| పెంతెకోస్తు పండుగ | – పెంతెకోస్తు పండుగ లేదా? |
| పర్ణశాలల పండుగ | – పర్ణశాలల పండుగ లేదా? |

పస్కాపండుగ యషువ మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యం, పర్ణశాలల పండుగ ఆయన జన్మదినమునకు సాదృశ్యంగా యివ్వబడినది. యషువ మెస్సీయ 331/2 సం॥లు ఈలోకంలో శరీరధారిగా జీవించాడు.

1నెల నీసాన్ 14 ఆయన మరణదినం
2నెల
3నెల
4నెల
5నెల
6నెల
7నెల ఏతనీమ్ 15వ తేది ఆయన జన్మదినం

### 6 నెలల గ్యాప్

ఆయన పుట్టుకకూ–మరణానికి 6 నెలల గ్యాప్ బైబిల్ క్యాలెండరు ప్రకారంగా సరిపోతుంది. ఈ అబద్ద బోధకులైన క్రైస్తవ బోధకుల లెక్క ప్రకారం ఆయన డిశెంబర్ 25న పుడితే

1. డిశెంబర్ 25 నుండి జనవరి 25కి 1 నెల
2. జనవరి 25 నుండి ఫిబ్రవరి 25కి 2 నెలలు
3. పిబ్రవరి 25 నుండి మార్చి 25కి 3 నెలలు
4. మార్చి 25 నుండి ఏప్రియల్ 25కి 4 నెలలు
5. ఏఫ్రిల్ 25 నుండి మే 25కి 5 నెలలు
6. మే 25 నుండి జూన్ 25కి 6 నెలలు

జూన్ 25న ఎపుడైనా గుడ్‌ఫ్రైడే వచ్చినదా? గనుక మోసపోకండి.

మీరు వాక్యాన్ని ప్రేమిస్తే, సత్యాన్ని చాలా సులభంగా గ్రహించగలరు. సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది. పర్ణశాలల పండుగ బైబిలు క్యాలెండరు ప్రకారం 7వ నెలయైన ఏతనీమ్/టిష్రీ 15వ తేదినుండి 22వ తేదీ వరకూ జరుగును. లేవీ 23:39,44. అది ఈ సు॥ము 2011, అక్టోబర్ 12 నుండి 20 వరకూ వచ్చినది. ఇది ఎనిమిది దినముల పండుగ.

### పర్ణశాల పండుగ సంఖ్యా 29:12–40 – ఇది ఎనిమిది దినముల పండుగ

| | | | |
|---|---|---|---|
| సంఖ్యా 29:12 | మొదటి దినము | ఏతనీమ్ 15 | **(పండుగ విశ్రాంతి దినము)** |
| సంఖ్యా 29:17 | రెండవ దినము | ఏతనీమ్ 16 | |
| సంఖ్యా 29:20 | మూడవ దినము | ఏతనీమ్ 17 | |
| సంఖ్యా 29:22 | నాల్గవ దినము | ఏతనీమ్ 18 | |
| సంఖ్యా 29:26 | ఐదవ దినము | ఏతనీమ్ 19 | |
| సంఖ్యా 29:29 | ఆరవ దినము | ఏతనీమ్ 20 | |
| సంఖ్యా 29:32 | ఏడవ దినము | ఏతనీమ్ 21 | |
| సంఖ్యా 29:35 | ఎనిమిదవ దినము | ఏతనీమ్ 22 | **(పండుగ విశ్రాంతి దినము)** |

సంఖ్యా 29:35 ................ ఎనిమిదవ దినము వ్రతదినము.
ద్వితీ 16:11,14 ............. అందరితోనూ ఈ పండుగను ఆచరింపవలెను.
ద్వితీ 16:10 .................. మన స్వేచ్ఛార్పణలు యావెకు ఇవ్వవలెను.
ద్వితీ 31:11 .................. ధర్మశాస్త్రమును చదువవలెను.
ద్వితీ 31:12 .................. ధర్మశాస్త్రమును వినిపించుటకు ప్రజలను పిలువవలెను.
జెఫన్యా 3:18 .................. యావె ప్రోగుచేయుచున్నాడు. మనము అందులో ఉండవలెను.
నెహెమ్యా 8:17 ............... మనము పర్ణశాలో నివసింపవలెను.
జెకర్యా 14:18,19 ........... పర్ణశాలలకు రానియెడల శిక్ష ఉంది సుమా!
యెషయా 29:1 ............... పండుగలను ఆచరించుట జ్ఞాపకము చేసికొనుము.
కీర్తనలు 42:4 ................. సంతోషించి, ఉత్సహించి ఆరాధించే సమయము.
నహూము 1:15 .............. పండుగలను ఆచరించి మ్రొక్కుబడులను చెల్లించవలెను.
యోహాను 7:2 ................ యషువ ఆచరించెను.
అ॥కార్య 18:21 .............. ఇంగ్లీష్ బైబిల్లో చదవండి. తెలుగు బైబిలులో ఈ వాక్యం లేదు.

అ॥కార్య 18:21 But bade them farewell, saying, I must by all means keep this feast that cometh in Jerusalem: తెలుగు బైబిల్‌లో ఎత్తివేసారు. ఈ వాక్యము మన మెస్సీయ్య శిష్యుడైన సౌలు యెరూషలేములో జరగబోయే పండుగకు ఎలాగైనా వెళ్ళాలి అని వ్రాసాడు. చాలా మంది పండుగలు లేవు అవి కొట్టివేయబడినవి అని అంటుంటారు. వాస్తవానికి అందులో నిజం లేదు. పండుగలు ఉన్నాయి. ఈ క్రింది వాటిని పరిశీలించండి.

## బైబిలు పండుగలు.

బైబిలు పండుగలు పరిశుద్ధ గ్రంథములో పరమతండ్రియైన యావె మనకు అనుగ్రహించిన పండుగలు చాలా విలువైనవి. అర్ధవంతమైనవి, సంతోషింపతగినవి. పాత నిబంధనలోని భక్తులేకాదు క్రొత్త నిబంధనలోని భక్తులు సహితం వాటిని ఆచరించారు అవే నిజమైన పండుగలు, యషువ మెస్సీయ మరియు ఆయన శిష్యులు, తరువాత వారి అనుచరులు ఆచరించారు. వారే గదా మన మాదిరి? మరి మనము కూడా ఆచరించాలి గదా! అందుకే క్రొత్త నిబంధనలో వారు ఆచరించిన విషయాలు చదవండి. వారి మాదిరిని వెంబడించండి. క్రొత్త నిబంధనలో మెస్సీయ శిష్యులు ఆచరించినవి చదవండి.

| బైబిలులోని యావె పండుగలు | క్రొత్త నిబంధనలో మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించినవి |
|---|---|
| **1. క్రొత్త సంవత్సర పండుగ**<br>**ఆబీబ్/నీలాన్ 1 ఎస్తేరు 3:7, నిర్గమ 12:2** | **మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును దీనినే సంవత్సరాది/ఉగాది అని అంటారు. ఇది బైబిలు పండుగ. నిర్గమ 40:2, ద్వితీ 11:12, కీర్తనలు 65:11, 2దిన 29:17, ఎజ్రా 7:9, 10:17** |
| **2. పస్కా పండుగ**<br>**ఆబీబ్ / నీసాన్ 14 లేవీ 23:5** | **మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. మెస్సీయ మరణదినమునకు సాదృశ్యము. రొట్టె-ద్రాక్షారసం తీసుకుంటూ పాద ప్రక్షాళంతో ఆచరించవలసిన పండుగ, నిర్గమ 13:10 మార్కు 14:1-35, అ॥కార్య 12:4, 20:6 1కొరింథీ 11:23-31** |
| **3. పులియని రొట్టెల పండుగ**<br>**ఆబీబ్ / నీసాన్ 15-21 లేవీ 23:6-8** | **మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. పులిపిండిలేని ఆత్మీయ జీవితమును గూర్చి తెలియపరుస్తున్న పండుగ అ॥కార్య 12:3, 20:6, 1కొరింథి 5:8** |
| **4. వారముల పండుగ**<br>**(పెంతెకొస్తు పండుగ) సీవాన్‌లో మొదటి దినము లేవీ 23:9-21** | **మనకు మే - జూన్ నెలలో వచ్చును. వారములోని మొదటి దినమున వచ్చును. పరిశుద్ధాత్మకు సాదృశ్యమైన పండుగ అ॥కార్య 2:1, 20:16, 1కొరింథి 16:9** |
| **5. జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ**<br>**ఏతనీమ్ 1 లేవీ 23:23-25** | **మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ 2థెస్స 4:16** |
| **6. పాప ప్రాయశ్చిత్తార్ధదినము**<br>**(ఉపవాస దినము) ఏతనీమ్ 10 లేవీ 23:26-32** | **మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రక్తము ద్వారా మనకు పాప ప్రాయశ్చిత్థము జరుగునవి తెలియపరచు దినము అ॥ కార్య 27:9** |
| **7. పర్ణశాలల పండుగ**<br>**(గుడారముల పండుగ)**<br>**ఏతనీమ్ 15-21 లేవీ 23:33-35-,39-44** | **మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ జన్మదినమును తెలియపరుచు పండుగ. యెహోను 7,12-14-37, అ॥కార్య 18:21 ఇంగ్లీష్లు బైబిల్లో చదవండి.** |
| **8. అంత్యదినమైన మహాదినము**<br>**1 ఏతనీమ్ 22 లేవీ 23:36-39** | **మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది రాబోయే తీర్పు దినమునకు సాదృశ్యమైయున్నది. యెహోను 7:37** |
| **9. వారపు విశ్రాంతిదినము**<br>**పతి నెలకు 4,5 దినములు లేవీ 23:3** | **ఇది ప్రతి వారాంతమున వచ్చును. ఆరు దినములు పనిచేయు దినములు యెహె 46:11, లూకా 13:14, ఏడవ దినము విశ్రాంతి దినము మత్తయి 28:1, మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించారు. మత్తయి 24:20, లూకా 4:16, హెబ్రీ 4:9 అ॥కార్య 17:2** |
| **10. నెలపొడుపు దినము - ప్రతీ నెల ఆరంభదినము**<br>**సంఖ్య 10:10, 28:11** | **ఇది ప్రతి బైబిలు నెల మొదటి దినమున వచ్చును. భక్తులు ఆచరించిరి. ఆచరించమని వ్రాయబడినది. 2 రాజులు 4:23, యెషయా 66:23, కొలస్సీ 2:16,17** |

**గమనిక:** జనవరి 1క్రొత్త సం॥ము, డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్, లెంట్, గుడ్‌ఫ్రైడే–ఈస్టర్ సన్‌డే, క్రిస్టమస్ అనునవి. బైబిల్లోలేని పండుగలు, ఇవి అన్యాచారము నుండి క్రైస్తవ్యమునకు సంక్రమించినవి. వీటికి బైబిలు వాక్యధారములు లేవు. ఇంకనూ పూర్తి వివరములకై మన **www.aotle-india.org** వెబ్‌సైట్‌ను దర్శించండి!

## పరమతండ్రి మనుష్యులతో మాట్లాడే విధానములు

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

**పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాట్లాడిన ఎలోహిం! ఈదినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడెను.** హెబ్రీ 1:1

పరమతండ్రియైన యావె మనుష్యులతో మాట్లాడిన విధములు అనేకములు. చాలా మందికి ఈ విషయం అర్ధమవ్వక ఆయన వాళ్ళు అనుకున్నట్లు గానే మాట్లాతాడని భ్రమపడుతున్నారు. లేక వాళ్ళు కోరుకున్న వ్యక్తుల్లో నుండే మాట్లాడతాడని పిచ్చిగా ఊహించుకుంటున్నారు. మనకి ఏదైనా విషయం అర్ధం కాకపోతే : ఇతరులు దానిని ఎలా చేసారో/ చేస్తున్నారో చూసి నేర్చుకోవాలి. అదే విధంగా పరమతండ్రి మనుష్యుని పుట్టించిన దగ్గర నుండి మనుష్యులతో ఎలా మాట్లాడుతున్నాడో అది చూచుకొని గ్రహించుకోవాలి. అప్పుడు పరమతండ్రి విధానం మనకు అర్ధం అవ్వగలదు.

చాలామందిలో ఒక నీచమైన అభిప్రాయం ఉంది. పరమతండ్రి అసలు మాటలాడడట: ఆయన ఎంతసేపూ మద్యవర్తుల ద్వారానే మాట్లాడతాడని బోధిస్తున్నారు. వాక్యం చాలా మర్మంగా ఉంది మర్మమనేది అందరికీ చెప్పేది కాదు. అది నమ్మకస్తులకు మాత్రమే చెప్పదగినది. మత్యయి. 13:10,17, మర్మములు అందరి కోసమూ కాదు.

హెబ్రీ 1:1 చూస్తే నానా సమయములలో నానా విధములుగా మాట్లాడిన ఎలోహిం అని ఉంది. అంతేగాని వేరొకవిధంగా అని లేదు. అందుకే యషువ మెస్సీయ చెప్పాడు. నా గొఱ్ఱెలు నా స్వరము వినును (యోహాను 10:26) అని ఆదియందు ఎలోహిం (ఎలోహిం కుమారుడు కాదు) భూమ్యకాశమును సృజించెను ఆది 1:1 ఎలా సృజించాడు?

ఎలోహిం వెలుగుకమ్మని పలుకగా ఆది 1:3 పలుకగా అది కలిగెను. పలికెను అనే పదములు 9,10 సార్లు మనకు కనిపించును. ఇది పలికినది పరమ తండ్రియైన యావె.

మనుష్యులను చేసిన తరువాత వారితో కూడా ఆయనే స్వయంగా మాట్లాడాడు. ఆది 2:17, 3:9,13,16,17,22, 4:6,7,9 7:1, ఇలా తను చేసిన మనుష్యులతో ఆయనే స్వయంగా మాట్లాడుచూ వచ్చాడు. రానురాను ఆయన మనుష్యులతో సహవాసం చేస్తూనే తన దూతలను పంపిస్తూ, తనే కొన్నికొన్ని సార్లు దిగివస్తూ, తరువాత మద్యవర్తుల ద్వారా, న్యాయాధిపతుల ద్వారా, రక్షకుల ద్వారా, విమోచకుల ద్వారా, నాయకుల ద్వారా, ప్రవక్తల ద్వారా, ధర్మశాస్త్రము ద్వారా ఇలా అనేక రీతులుగా తన ప్రజలతో ఆయన మాట్లాడుతూ వచ్చెడివాడు. ఒకొకర్ని ఒకొక రీతిగా ప్రేరేపించి, తన కార్యములను తన ప్రజల కొరకు చేసుకుంటూ వచ్చాడు.

- అబ్రముతో ఆయన స్వయంగా మాట్లాడాడు ఆది 12:1
- అబ్రాముతో యావె వాక్యము దర్శనం ద్వారా మాట్లాడాడు ఆది 15:1
- అబ్రహముతో యావె మాట్లాడిన విధము ఆది 18:1,33
- లోతుతో యావె తన దూతలను పంపి మాట్లాడారు ఆది 19:1,29
- చాలా కాలం తన భక్తులందరితో యావె యే స్వయంగా మాట్లాడాడు. ఇశ్రాయేలు ప్రజలను రక్షించడాన్కి మోషేను పిలిచి మోషేతో ముఖిముఖిగా యావె మాట్లాడాడు. తదుపరి యెహషువతో, తరువాత న్యాయాధి పతులతో, రక్షకులతో, విమోచకులతో, రకరకాలుగా మాట్లాడాడు.
- బిలాముకు బుద్ధిచెప్పడాన్కి గాడిద ద్వారా మాట్లాడాడు
- ఏలియాతో మాట్లాడినపుడు సుడిగాలి ద్వారా మాట్లాడాడు
- ఎలీషాతో వేరొక విధంగా మాట్లాడాడు
- యోబుతో సుడిగాలి ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో కలల ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో దర్శనముల ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో ప్రవక్తల ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో యాజకుల ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో రాజుల ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో క్రిందున్న వారితో మాట్లాడాడు
- కొంతమందితో ఆయన తన స్వరము ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో విశ్వాసం ద్వారా మాట్లాడాడు
- కొంతమందితో ఆయన దూతల ద్వారా మాట్లాడాడు
- ప్రవక్తలు కాని వారి ద్వారా కూడా మాట్లాడాడు
- అన్యజనుల పెదవుల ద్వారా మాట్లాడాడు
- అన్యరాజుల ద్వారా మాట్లాడాడు
- ఈలవేసి, పిలిచి మాట్లాడిన సంఘటనలు కలవు.

కాని ఇశ్రాయేలీయులకు బుద్ధి రాలేదు. అదే విధంగా నేడు నేటి జనాంగాన్కి ఆయన మాట్లాడే విధానం తెలియక, ఆయన స్వరం వీరు ఎరుగక, నీచంగా ప్రవర్తిస్తున్నారు.

- దర్శనముల ద్వారా యోసేపుతో మాట్లాడాడు
- యోవె దాత ద్వారా మరియమ్మతో మాట్లాడాడు
- బాప్తిస్మమిచ్చే యోహాను ద్వారా మాట్లాడాడు
- యషువ మెస్సీయ ద్వారా ప్రజలతో మాట్లాడినారు.
- అపోస్తలుల ద్వారా మాట్లాడినాడు. పరిశుద్దాత్మ ద్వారా మాట్లాడినాడు
- శబ్దము ద్వారా ఆయన మాట్లాడాడు
- పత్రికల ద్వారా ఆయన మాట్లాడాడు
- చేతి వ్రాతవలన ఆయన మాట్లాడాడు
- వ్రాయబడిన వాక్యం ద్వారా ఆయన మాట్లాడాడు
- సర్వము ద్వారా ఆయన మాట్లాడాడు
- అనేక రకములైన భక్తుల అనుభవములను చూసిన తర్వాత, పరమతండ్రి మిమ్మలను నడిపించే విధానము కూడా మికు తెలియాలి. అది తెలియక పోతే మీకు ఆయన ఆత్మలేనట్టేలేక్క.

**పరమతండ్రి బాలుడైన సమూయేలును స్వరము ద్వారా పిలిచాడు (1సమూ 3:4,20) ముందు గ్రహించకపోయినా గాని తరువాత గ్రహించుకున్నాడు. అదే విధముగా ఆయన నిన్ను పిలుస్తున్నాడేమో చూడు.**

**పరమతండ్రి కలలు, దర్శనముల ద్వారా మనిషికి ఒక ఉపదేశమును స్థిరపరచును (యోబు 33:14,18) ఒకవేళ నీవు గ్రహించలేకపోవుచున్నావేమో? నీ కలలను దర్శనములను నీవు నిర్లక్షపెట్టక వాటి ద్వారా నీకు జరగబోయే ముఖ్యమైన 4 విషయములు గ్రహించుము.**

**పరమతండ్రి నీ వాహనము ద్వారా నీతో మాట్లాడుచున్నాడే మోనీవు గ్రహించుము. (సంఖ్యా 22:21,32) యాక్సిడెంట్ ద్వారా, వాహనము నుండి నిన్ను క్రిందికి పడద్రోయుట ద్వారా కూడా పరమతండ్రి నీతో మాట్లాడును. అది నీ** వెప్పుడైనా గ్రహించావా?

శిక్షలు పంపి ఆయన నిన్ను సరిచేయుకాలమును నీవు గ్రహించగలవా? నీ ధనము, నీ బలము తీసివేసి నిన్ను అనారోగ్యముతో నింపి, మంచం ఎక్కించి నీకు వర్తమానం సిద్దపరుచును. అది నీవెప్పుడైనా గ్రహించావా?

ఈలవేసినిన్ను పిలిచి (యెషయా 5:26,7:18, జెకర్యా 10:8) నిన్ను బలపరిచే స్వరమును నీవు ఎప్పుడైనా గ్రహించావా?

పరమతండ్రియైన యావె దూతలను నీవు ఎప్పుడైనా చూసావా? వర్తమానం తీసుకొచ్చే దూతలు, ప్రమాదముల నుండి విడిపించే దూతలు, మార్గమును సరాళము చేయు దూతలు, రక్షకబటుల్లా నీ కుడివైపు నీ ఎడమవైపు ఉండే దూతలను నీ వెప్పుడైనా ఆత్మరూపంలో చూసావా?

మెల్లనైన స్వరముతో (యోషయా 30:21) చల్లగా మాట్లాడే ఆయన స్వరమును నీవెప్పుడైనా విన్నావా? అలాంటి అనుభవము నీకుందా? అటులనే సాతాను స్వరమును (యెషయా 29:2,5) నీవు కనిపెట్టగలవా?

పరిశుద్దాత్మ ద్వారా నడిపించబడే అనుభవం నీకుందా? అ॥కార్య 8:29, 10:19, 16:6,8.

పరమతండ్రి ద్వారా రేపబడిన శత్రువు ఎవరో? సాతాను ద్వారా నీపైకి వచ్చు శత్రువు ఎవరో? నీవు గ్రహించుకోగలవా?

పరజనుల పెదవుల ద్వారా (యెషయా 28:13) అన్యజనుల మాటల ద్వారా (1కొరింథీ 14:21) తండ్రి నీతో మాట్లాడుతుంటే నీవు పసిగట్టగలవా?

సాతాను స్వరమునకు - పరమతండ్రి స్వరమునకు, సాతాను కలలు, దర్శనాలకు (యోబు 7:12,16) పరమ తండ్రి కలలు దర్శనాలకు (యోబు 33:14,18) తేడా నీకు తెలుసా?

పరమతండ్రి ద్వారా పంపబడే ప్రవచనములకు, సాతాను సేవకుల ద్వారా చెప్పబడే ప్రవచనములకు తేడా నీకు తెలుసా? అటులనే సాతాను చేసే సూచనక్రియలకు పరమతండ్రి చేసే సూచక్రియలకు తేడా మీకు తెలుసా?

సాతాను నడిపే సంఘాలకు, పరమతండ్రి నడిపే సమాజములకు తేడా నీకు తెలుసా? అది తెలుసుకోండి. ఇవన్నీ వాక్యప్రకారంగా తెల్సుకోకపోతే మీరు సత్యములో లేనట్టే లెక్క భక్తి అంటే సరదా గాని, వేళాకోళం గాని కాదు. గనుక భక్తి చేసేవాళ్ళ సరదాగా గాని, లేక వేళకోళంగా గాని ప్రవర్తించకూడదు.

పరమతండ్రి మనతో ఎలా మాట్లాడుచున్నాడో మనం చూసుకోవాలి. మనుష్యుల అభిప్రాయములు, పద్ధతులు, పడికట్లు, కట్లు లేక కట్టుబాట్లు కాదు గాని పరమతండ్రి మనలను నడిపించే విదానము ఏమిటో అదే చూసుకోవాలి. ప్రతీమానవుడు అబద్ధికుడే (రోమా 3:4) గాని ఆయన మాత్రమే సత్యవంతుడు. ఆయన మనతో ఎలా సంభాషిస్తున్నాడో, ఎలా మాట్లాడుతున్నారో అది తెల్సుకుంటే మీరు ధన్యులైనట్లే.

యోషీయ రాజు గూర్చి మీ అందరికీ తెలుసు. 8 ఏండ్లవాడై యెరూషలేమును 31వ సం॥లు ఏలిన మంచిరాజు 11 దిన 34:1,35:19, వరకూ చదివితే అతని ఘనమైన కార్యములను గూర్చి మనము తెల్సుకొనగలము. అలాంటి అంత గొప్ప భక్తి మర్యాదలు కలిగిన యూదారాజు. ఐగుప్తు రాజైన నెకో చేతిలో బాధకరమైన చావు కొని తెచ్చుకున్నారు. ఎందుకో తెలుసా? యావె నోటిమాటగా పలుకబడిన నెకోమాటలను వినక 22 ఐగుప్తురాజైన నెకోతో పరమతండ్రి మాట్లాటం ఏమిటి? యూదారాజైన నేనే గదా పరమతండ్రి బిడ్డను, నేనేగదా 8వ సం॥నుండి యెరూషలేమును ఏలుతున్నవాడిని, యావె కార్యములు జరిగించుచున్నవాడను. నాతో మాట్లాడక ఐగుప్తు రాజైన నెకోతో యావె మాట్లాడటమా! అది జరగని పని అని భ్రమపడి మారువేషం వేసుకొని యుద్దానికి వెళ్ళి బాధకరమైన మరణాన్ని కొని తెచ్చుకున్నాడు. 23:24 వచనములు ఐగుప్తీయులంటే సున్నతి లేనివారు యూదులంటే సున్నతి కలిగిన వారు. కాని పరమతండ్రియైన యావెకు అన్యుడు-యూదురు సమానమే రోమా 3:29, ఆయన యూదులకు అన్యిజనులకు ఒకే ధర్మశాస్త్ర కట్టడ నియమించాడు. పరమతండ్రియైన యావె అందరికీ సర్వాధికారి అ॥కార్య 10:34,36 ప్రతీ జనములోను ఆయనకు భటపడి నీతిగా నడుచువారిని ఆయన అంగీకరించును అ॥కార్య 10:35.

అది యెరుగని యోషీయా ఐగుప్తు రాజైన నెకోను చాలా చిన్న చూపుచూసాడు. అన్యజనుల పెదవుల ద్వారా కూడా ఆయన మనతో మాట్లడతాడు. (యెషయా 28:13, 1కొరింథీ 14:21) అనే సంగతి పాపం ఈ భక్తిపరుడైన యోషీయా రాజుకు తెలియలేదు. అందువలనే మరణాన్ని కొని తెచ్చుకున్నాడు. అక్కడికీ ఐగుప్తు రాజైన నెకో చెప్పాడు. ఏమి చెప్పాడో మీరు బైబిలు తీసిచదవండి. 11 దిన 35:20,24 యూదా రాజు విన్నాడా? ఎందుకు వినలేదు? ఎందుకు వినరో మీకు తెలుసా? హవ్వమ్మ ఎందుకు వినలేదు ఆది 3:6 ఈ వాక్యాలు కూడా చదవండి ప్రజలు ఎందుకు వినరో మీకే తెలుస్తుంది. నిర్గమ 6:9, 7:22, ద్వితీ 1:43 1సమూ 2:25, యెహె 3:7, యోహాను 8:43, 8:47, 6:60, యిర్మీయా 11:8, 6:10, 22:21, 1 యెహాను 4:6, పరమతండ్రి మాట గుర్తు పట్టక పోయినా ప్రమాదమే, వినకపోయినా ప్రమాదమే గనుక మీరు ఎలా ఉన్నారు మీరే పరిశీలించుకోండి.

రెండు సం॥రాల క్రిందట నాకొక దర్శనం వచ్చింది. అందులో నేను గ్లాస్‌తో నింపబడిన ఒక రూమ్‌లో ఉన్నాను. దానికి 3 బలమైన తలుపులు గ్లాస్‌వి ఉన్నాయి. ఎవర్ని నా దగ్గరకు అలవ్ చేయడంలేదు. నా కుటుంబాన్ని గాని మా సమాజసభ్యులను గాని ఎవర్ని నా దగ్గరకు రానివ్వడం లేదు. అందరూ 3 గదులకు దూరంగా నిలబడి గ్లాస్‌లోంచి నన్ను చూస్తున్నారు. ఈ లోగా ఒక వ్యక్తి బహుబలంతో 3 గ్లాస్ తలుపులను పగులగొటుకొని నా దగ్గరకు వచ్చి **"మీ ద్వారా ఎంతో బలమైన సువార్త జరగవలసి ఉండగా, మీరు ఇక్కడ ఏమి చేస్తున్నారు? ముందు మీరు బయటకు రండి"** అని చెప్పి మూయబడిన తలుపులను పగుల గొట్టి వెళ్ళిపోయాడు. అప్పుడు మా సమాజసభ్యులు ఆ వ్యక్తిని చాలా నీచంగా తిట్టి తరిమేసారు. నన్ను రకరకాల ప్రశ్నలు అడగటం ప్రారంభించారు. నేను వేటినీ పట్టించుకోకుండా **"నా ద్వారా జరగవలసిన బలమైన సువార్త"** ఏమిటి అని మాత్రమే ఆలోచించుకుంటున్నాను. దాని విషయమే ఆలోచిస్తూ నాహృదయంలో భద్రపరచుకున్నాను (మత్తయి 2:49,51).

ఈలోగా నాకు ఇంకొక దర్శనం వచ్చింది, నేను నాకు చాలా బాగా పరిచయస్తులైన కొందరితో కలిసి ఒక అరణ్యంలో ప్రయాణం చేస్తున్నాము. అనుకోకుండా నాకాలు ఒక ఉరిలో చిక్కుకుపోయింది. తీరా కాలు తీసుకుందామనుకునే సరికి చెయ్యికూడా ఇంకొక ఉరిలో పడిపోయింది. ఎంత లాగుకుంటున్నా రావడంలేదు. చాలా యిబ్బంది అవుతుంది. కొంచెం సేపు అయ్యాక నేను ఎంతో ప్రేమించిన నా సహోదరుడు నా దగ్గరకు వస్తుంటే చూసి చాలా సంతోషపడి ఇతని ద్వారా నేను ఉరి నుండి తప్పించుకోగలను లేక విడిపింపగలను అని అనుకొని బ్రదర్, నా కాలు ఉరిలో పడిపోయింది. కొంచెం లూజ్ చెయ్యండి అని అడిగాను. అతను దగ్గరకు వచ్చి అటు ఇటు చూసి ఇంకా టైట్ చేసి పారిపోయాడు. అప్పుడు అనుకున్నాను ఇతను చాలా నమ్మక ద్రోహి / నిజమైన స్నేహితుడు కాదు అని ఇంత నమ్మకమైన ద్రోహమా! అని ఆశ్చర్యం వేసింది.

కొంచెం సేపు పోయాక ఇంకొక సహోదరుడు, నా వలన ఎంతో మేలు పొందిన వ్యక్తి వస్తుంటే చూసి సంతోషించి అతడ్ని సహయం చేయమనికోరాను. అతను కూడా అటు-ఇటు చూసి కాలు-చేయి కూడా టైట్ చేసి పరుగెత్తుకు పోయాడు. ఏం చేయాలో ఎలా విడిపించుకోవాలో అర్ధం కాని పరిస్థితి అయ్యింది నాకు. బాధ ఇంకా ఎక్కువ అయ్యిపోతుంది.

మరో కొంచెం సేపు పోయాక ఇంకొక తెలిసిన సహోదరుడు ఇతను కూడా నా వలన ఎంతో మేలు పొందినవాడే వస్తుంటే చూసి సహాయం చెయ్యమని ప్రాధేయపడి ఆర్ధించాను, బ్రతిమలాడాను. కాని అతను కూడా సహాయపడే వ్యక్తిలా దగ్గరకు వచ్చి రక్తం కారేలా ఇంకా గట్టిగా టైట్ చేసేసి పరుగెత్తుకుని పోయాడు.

కాలు నుండి, చేతినుండి రక్తం కారిపోతుంది. చిమ్మచీకటి పడిపోతుంది మనిషి సంచారం కానరాని పరిస్థితి ఏర్పడుతుంది. ఈలోగా ఒక మంచి కుటుంభస్తులైన భర్త-భార్యలు నా వైపుకు రావడం చూసాను. వాళ్ళెవరో కాదు. నా స్వంత బ్రదర్, సిస్టర్ అన్నట్లుగా నేను అనుకున్నవారే. వాళ్ళని చూడగానే నాకు ధైర్యం వచ్చేసింది. వాళ్ళిద్దరూ నాకు సహాయం చేస్తారని, నన్ను ఉరి నుండి తప్పిస్ధారనితలంచి సంతోష వాళ్ళకు షలోం చెప్పి నన్ను బయటకు లాగమని కోరాను. ఆ సహోదరుడు ముందుకు వచ్చి సహాయం చేయాలని ప్రయత్నిస్తుండగా అతని భార్య "ఏమండీ, మీరు వెళ్ళవద్దు.

ఆయన ద్వారా మనము పడిన బాధ మర్చిపోయారా? అవసరమైతే మనల్ని కూడా పత్రికలో వేసి వ్రాయగలరు. గనుక ఆయనకు సహాయం చేయవద్దు. మన దారిన మనం పోదాం రండి" అంది. ఆ సహోదరుడు నాకు నిజంగా సహాయం చెయ్యాలని అనుకున్నాడు. గాని తన భార్య చేయనివ్వలేదు. తన భార్య మాట తీసివేయలేక ఆయన కూడా నన్ను అలాగే వదిలేసి వెళ్ళిపోయాడు.

ఇక ఆ ఉరినుండి విడిపించడాన్కి నా భార్య గాని, నా పిల్లలు గాని అక్కడ లేరు. నా అనుకున్న వాళ్ళంతా నన్నలా వదిలేసి వెళ్ళిపోయారు. చాలా వరకూ రక్తం కారిపోతుంది. చీకటి పడిపోతుంది. దుష్టమృగాలకు నేను ఆహారం అయ్యిపోవలసిందేనా? అని అనుకుంటూ ఏడుస్తూ "నేనెవరికీ అవసరలేద్దా?" "ఎందుకు నన్నిలా వదిలి వెళ్ళిపోతున్నారు?" అని ఆలోచిస్తూ ఆకాశం వైపుకు తేరి చూసాను. **"నీవు నాకు కావాలి"** అనే ఒక స్వరం నాకు వినపడింది. స్వరం వినడం, ఉరి తెగిపోవడం రెండూ ఒక్క క్షణంలోనే జరిగిపోయాయి. అప్పుడు అంతా నాకు అర్ధమయ్యింది. ఈ 5గురు ఉరి బిగించే వాళ్ళే గాని లూజ్ చేసే వాళ్ళుకారని గ్రహించాను. అది పరమతండ్రి ద్వారానే సాధ్యం గనుక పరమతండ్రి చెప్పిన పందాలోనే వెళ్ళి సాతాను ఉరి నుండి తప్పింపబడ్డాను. పరమతండ్రి చూపించే కలల్లో /దర్శనములలో:

- నరులు గర్విష్టులు కాకుండునట్లు,
- తాము తలచినకార్యము వారు మానుకొనచేయునట్లు,
- గోతికి పోకుండ వారిని కాపాడునట్లు,
- కత్తివలన నశింపకుండ వారి ప్రాణమును తప్పించునట్లు,
- ఆయన వారి చెవులను తెరువజేయును వారి కొరకు ఉపదేశము సిద్దపరచును యోబు 33:15,18.

ఆవిధంగా పరమతండ్రి ముందే వాళ్ళ హృదయంలోని దుష్టఆలోచనలను మనకు చూపించి గోతికి పోకుండా మనల్ని కాపాడుతాడు. పరమతండ్రి చెప్పిన తర్వాత వాళ్ళను గూర్చి మనం ఆలోచించవలసింది ఉండదు. ఒక మనిషి గూర్చి వేరొక మనిషి దగ్గర ఎంక్వయిరీ చెయ్యడం కన్న, పరమతండ్రి దగ్గర ప్రార్ధన చేసుకుని తెల్సుకున్నవాడే నిజమైన భక్తుడు అవుతాడు. ఈ ఎత్తుకు ప్రార్ధనాపరులైన విశ్వాసులు ఎదిగే వరకూ కష్టమే. ఈ అనుభవం సంపాదించగలిగిన వారు మనుష్యుల విషయాలలో జాగ్రత్తగానే ఉంటారు.

విశ్వాసుల్లో సరియైన ఆత్మలేనట్లే, బోధకుల్లో కూడా లేదు. అన్నిటికంటే ముఖ్యంగా తండ్రి భయం లేదు. ప్రతివారు స్వనీతిని ప్రదర్శిస్తూ ఎదుటి వారని కూలదోయడానికే చూస్తున్నారు. నాలుకలు వాళ్ళ యిష్టం వచ్చినట్లు ఆడిస్తున్నారు. చెడుచెప్పడానికి నాలుకలను బాణములుగా సంధిస్తున్నారు. వీళ్ళు చెప్పే చెడుకి పైగా పరమతండ్రి వాక్యములను అడ్డుపెట్టికొంటున్నారు. గుసగులలాడుకోవడం, గుమికూడటం, అబద్దాలు ప్రచారం చేయడం, నిందలు మోపడం పెద్ద పెద్దగా నోరు తెరచుకొని వాగడం, కేకలు, బొబ్బలు పెట్టడం. లేకపోతే సైలంట్‌గా విషం కలిపివేయడం యివి విశ్వాసుల నేర్చుకుంటున్న దయ్యపు లక్షణాలు. వీటి నుండి పరమతండ్రి బిడ్డలు బయటకు రావాలి. రక్తసంభంధం కన్నా గొప్ప సంబంధం ఆత్మీయ సంబంధం అంటారు. ఇవన్నీ కేవలం నోటిమాటల వరకూనే పరిమితమా? గనుక ప్రార్ధనా పూర్వకంగా ఆలోచించండి.

# క్రైస్తవులకు దేవుళ్ళు ఎందరు?

*రబ్బీ : గంటా సుమంత్ కుమార్ (భీమవరం)*

ప్రపంచంలో అనేక మతాలున్నాయి. వాటిలో క్రైస్తవ మతం ఒకటి. భారతదేశం విషయానికి వస్తే ఈ దేశంలో కూడా అనేక మతాలున్నాయి. అనేక విధములైన విశ్వాసాలు వున్నాయి. ప్రాముఖ్యముగా క్రైస్తవులు అనబడే వారు. వారు నమ్ముచున్న పరిశుద్ధ బైబిలు గ్రంధమును పరిశీలిస్తే క్రైస్తవులకు దేవుళ్ళు ఎందరు? అనే ప్రశ్నకు సమాధానం ఈ సందేశం చూపుట ద్వారా మీకు అర్ధం కాగలదు అనేది నా విశ్వాసం. సెవెంత్ డే మరియు కొన్ని సంస్థలు దిత్వాన్ని బోధిస్తున్నాయి అది అసత్యం. ఏకత్వమే సత్యము. హిందూమతం నమ్మేది ముగ్గురు దేవుళ్ళు (బ్రహ్మ, విష్ణు, మహేశ్వర) అయితే క్రైస్తవులు నమ్మేది (తండ్రి కుమార, పరిశుద్ధాత్మ) ముగ్గురు దేవుళ్ళు. అయితే పరిశుద్ధ బైబిలు గ్రంధం చెప్పేది ఎలోహిం (దేవుడు) ఒక్కడే (ఎఫెసీ 4:5,6). మత్తయి 28:19 ను పరిశీలిస్తే అక్కడ వ్రాయబడినది తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్దాత్మ యొక్కయు నాములోనికి అని వ్రాయబడినది. అనగా నామములు అని వ్రాయబడలేదు. నామము అనేది ఏకత్వాన్ని సూచిస్తున్నది. కాబట్టి పరిశుద్ధ బైబిలు గ్రంధం చెప్పేది ఏకత్వము. యిర్మియా 31:31 ని పరిశీలిస్తే అక్కడ పరలోకపు తండ్రి వాగ్ధాన పూరితముగా అనిన మాటలు విశ్వసిస్తే "ఇదిగో-నేను (ఏకత్వం) ఇశ్రాయేలు వారితోను, యూదా వారితోను క్రొత్తనిబంధన చేయు దినములు వచ్చుచున్నవి: ఇదే పరలోకపు తండ్రి యావె వాక్కు. క్రొత్తనిబంధనను ఇస్తాను అని చెప్పింది ఒక్కరే అదే ఏక నామము. (ఒకే దేవుడు) సృష్టిని సృష్టించినది ఒక్కరే దానిని రక్షించేది. ఒక్కరే యెషయా 43:11 ను పరిశీలిస్తే "నేను నేనే పరలోకపు తండ్రిని నేను తప్ప వేరొక రక్షకుడు లేడు" ముగ్గురు దేవుళ్ళు అనే విశ్వాసంలో నీవు వుంటే ఆదిలో సర్వ సృష్టిని సర్వశక్తివంతుడు అయిన "ఎలోహిం" సృష్టిస్తే అక్కడే ఏకత్వం కలిగిన ఎలోహిం తప్ప వెరొకరు ఎవ్వరు లేరు. (ఆదికాంఢం 1:1,5) ఆదాము హవ్వలతో మాట్లాడింది ఒక్కరే గాని ముగ్గురు కాదు (ఆదికాండం 1:16) సృష్టియావత్తును సృష్టించింది ఎలోహిం అయిన సృష్టకర్త ఒక్కరే (ఆదికాండం 1:19). సృష్టి ఆరంభ పురుషుడు అయిన ఆదామును పిలిచింది ఒక్కరే (ఆది 3:9). ఎలోహిం ధర్మ శాస్త్రమును మోషేకి ఇచ్చింది ఒక్కరే (నిర్గమ కాండం 20:1,17). మోషేతో మాట్లాడింది ఒక్కరే. ఇశ్రాయేలు ప్రజలువిశ్వసించింది ఏకత్వమే (నిర్గమకాండం 20:19). బాలుడైన సమూయేలుకు ప్రత్యక్షమైన వాక్కు ఒక్కరు నుంచే (1సమూయేలు3:1,4) వచ్చింది. పరిశుద్ధ గ్రంధంలోను సంపూర్తిగా పరిశీలిస్తే పితరులందరితో మాట్లాడింది ఒక్కరు ఆయన "ఎలోహిం". యావె అను నామమును వ్యర్ధముగా నుచ్చరించకూడదు అనేది పది ఆజ్ఞలలో 3వది. అందుచేత యావె తండ్రి పరలోకమును విడచి భూలోకమునకు "యెషువ మెస్సీయ"గా వచ్చెను. పరిశుద్ధ గ్రంధాన్ని నమ్మే విశ్వసించే ప్రతి ఒక్కరు "యషువ మెస్సీయ" నామమునే నమ్మవలెను. ఈ నామములోనే రక్షణ వుంది. (హెబ్రీ 2:3,4) ఈ నామములోనే స్వస్థత వుంది. ఈ నామములోనే బాప్తీస్మము పొందాలి. ఈ విధముగానే పితరులు చేసారు, ఆచరించినారు.

నిర్గమ 20:3లోని పది ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ నేను (ఏకత్వము) తప్ప వేరొక ఎలోహిం (దేవుడు) నేను ఉండకూడదు. అలాగుననే 10 ఆజ్ఞలలో రెండవది పైన ఆకాశమందే గాని, క్రింద భూమియందే గాని, భూమిక్రింద నీళ్ళయందే గాని, యుండు దేని రూపమునైననూ, విగ్రహమునైననూ నీవు చేసుకొనకూడదు. వాటికి సాగిల పడకూడదు. వాటిని పూజింపకూడదు. నిర్గమ 20:4. పై లేఖనమును పరిశీలిస్తే ఈ లోక సృష్టికర్త ఒక్కడేనని స్పష్టముగా తెలియజేయబడతుంది.

ప్రేమించింది ఒక్కరు (యోహాను 3:16) ఆయనే సర్వశక్తివంతుడైన "ఎలోహిం". ప్రేమను వెల్లడి పరిచింది ఒక్కరు (రోమీయులకు 5:8). ఎలోహింను ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుట సమస్తము సమకూడి జరుగుచున్నవనియు (రోమీయులకు 8:28). యషువ మెస్సీయ్య చెప్పింది ఏమనగా "నేను, తండ్రి ఏకమై యున్నాము (యెహాను 14:7,10) మీరు నమ్మరా అని ఫిలిప్పుతో అన్నాడు. అబ్రహాము కంటే నేను ముందున్నవాడను అని చెప్పినది "యషువ మెస్సీయ్య" (యోహాను 8:58). అబ్రహాము కంటే ముందున్న వాడు సృష్టికర్త అయిన ఎలోహిం కాదా, ఆయన యషువా మెస్సియ్య కాదా?.

యషువా మెస్సియ్య చెప్పెను "నేను మార్గమును, నేనే సత్యమును, నేనే జీవమును (యోహను 14:6) ఈ మాటలు గమనిస్తే మార్గము ఆయనే సత్యము ఆయనే జీవము ఆయనే. అంటే ఈ మాటలు ఏకత్వాన్ని సూచిస్తున్నాయి. త్రిత్వ, దిత్వ సిద్దాంతము అనునది బైబిలు బోధించుటలేదు. ఒక్కసారి ఆలోచించగలరు.

కావున ఈ సందేశం ద్వారా పరిశుద్ధ బైబిలి గ్రంధము ఏకత్వాన్ని ప్రకటిస్తున్నది. బైబిలులో త్రిత్వ లేక దిత్వ

సిద్ధాంతలు లేవు. ఏకత్వమే ఆయన సిద్ధాంతం. సకల ప్రజలకు పరమాత్ముడైన "ఎలోహిం" ఒక్కడే సృష్టికర్త రక్షకుడు ఒక్కడే. ఆయన "ఎలోహిం అయిన యావె" యావె అనగా రక్షణకు మార్గము (యా అంటే రక్షణ వె అనగా మార్గము). కావున త్రిత్వ, దిత్వ సిద్ధాంతముల నుండి బయటకు వచ్చి సత్యమైన ఏకత్వములోనికి రండి. సర్వ సత్యాలను గ్రహించండి (యోహాను 16:13). సత్యము మిమ్ములను స్వతంత్రులునుగా చేయును (యెహాను 8:32). సత్యము సంత వీధిలోపడివున్నది. (యెషయ 59:14) కావున ఏకత్వమే సత్యమని నమ్మినందువల్ల మీరు సత్యవంతులు, సత్యసంబంధులు. మన సృష్టికర్త రక్షకుడు పరలోకపు తండ్రి అయిన యషువా మెస్సీయ మిమ్ములను దీవించిను గాక!

ప్రార్ధన:- ప్రియపరలోకపు తండ్రి! మీ ప్రియులైన పిల్లలను ఈ సందేశం చదివినపుడు గ్రహించగలిగే ఆత్మను వారికి ఇవ్వమని సత్యాన్ని గ్రహించగలిగే శక్తిని వారికి అనుగ్రహించమని నీ పరిశుద్ధమైన యషువా మెస్సీయ నామమున అడిగి వేడుకొనుచున్నము. ఆమెన్!

## ప్రశ్నలు-జవాబులు

**1. యషువ మెస్సీయ నామం ప్రచురించేవారైన మీలో చాలా తేడాలు కన్పిస్తున్నాయి. పండుగలు ఒకరు ఒకరోజున మరొకరు మరో రోజున చేస్తారు. ఆఖరికి న్యూమూన్ కూడా తేడాగా ఆచరిస్తారు. ఎందుకు?**

**జవాబు:-** యషువ మెస్సీయ నామం బోధించే వాళ్ళ దగ్గరున్న దయ్యాలు ఆదివారం వాళ్ళ దగ్గర లేవు. వాళ్ళకి వాక్యం తెలియదు. వీళ్ళైతే వాక్యం ఎరిగిన దయ్యాలు. ధర్మశాస్త్రం అంటూ బోధించే యషువ మెస్సీయ నామం వారు, బోధకుల్లోను, విశ్వాసుల్లోను కూడా వాక్యవిరుద్ధులై ఉన్నారు అందువలన ఈ సమస్యలు.

ఉదా:-బోధకులను తీసుకోండి: ధర్మశాస్త్ర ప్రకారంగా యషువ మెస్సీయ నామం బోధించే బోధకులు యవ్వనకాలమందు ఆయన సేవలోనికి రావాలి. అంటే మెస్సీయ, బాప్తిస్మమిచ్చే యోహాను, మరియు ధర్మశాస్త్రము ప్రకారం రమారమి 30 సం॥నుండి సేవ ప్రారంభించాలి (సంఖ్యా 4:3,23,30,34,39, లూకా 3:23). యవ్వన కాలమున ఆయన కాడిమోయవలెనని వాక్యం చెప్తుంది (వి॥వా 3:27) సువార్త చేసేవాడు సువార్త వలన బ్రతకాలి (1కొరింథీ 9:14) గనుక ఉద్యోగాలు, వృత్తులు చేయకుండా కంప్లీట్‌గా ఆయన కొరకు జీవించువారై ఉండాలి. ఒకప్రక్క ఉద్యోగం చేసుకుంటూ సేవ అనేది వాక్యవిరుద్ధం. గనుక ఇట్టివారు ఎంతమంది ఉన్నారు? వీళ్ళందరూ పిలవబడినవారు కారుగాదా! రెండవ కోవకి వస్తే ఉద్యోగం రిటైర్డ్ అయ్యాకో, లేక VRS యిచ్చో సేవ అంటున్నారు. వీళ్ళను పరమతండ్రి పిలవడు. వీళ్ళు ఆయన సేవకులు కారు. వీళ్ళకీ పిలుపు/ఏర్పాటు ఉండదు. ఇక సంఘాలలో గొడవలు పెట్టకుని లేక రాజకీయములు చేసి విడిపోయి సేవ అంటున్నారు. వీళ్ళు మొత్తానికి దొంగలు ఇలాంటి అక్రమస్తులు యషువ మెస్సీయ సమాజములలో ఉన్నారు. అందువలననే ఈ ప్రాబ్లమ్స్. విశ్వాసులు కూడా బుద్ధిహీనులు. వాళ్ళకిష్టమైన బోధకుల్ని వారు ఉంచుకుంటూ, వారు వాక్యానికి సరిపోకపోయినా వారితోనే జీవిస్తూ తమకు సంఘస్తులుగా ఉంటారు. ఇలాంటి వాళ్ళు కోకొల్లలుగా ఉన్నారు గనుకనే ప్రాబ్లమ్స్.

బైబిలు క్యాలెండరు ఉంది. అక్కడ క్యాలెండర్లు తయారు చేసే వాళ్ళ దగ్గర కూడా కొన్ని దయ్యాలు ఉండి ఎవడి క్యాలెండరు వాడిదే అన్నట్లు ప్రింట్ చేస్తున్నారు. అదే రీతిగా బైబిల్స్ ప్రింట్ చేస్తూ ఎవడి బైబిల్ వాడిది అన్నట్లుగా చేస్తున్నారు. నాకు తెలిసి యషువ మెస్సీయ నామం వాళ్ళు 10 రకాల బైబిల్స్ ప్రింట్ చేసారు. ఎవడి గొప్ప (అహం) వాడిది చూపించుకున్నారు. ఇది జరుగుతున్న వాస్తవం.

ఇక పండుగల తేదీలు ఎందుకు తేడా వస్తాయంటే :ఇండియాలో వీళ్ళకి డబ్బు పంపించే వారు అమెరికాలో గాని, లేక ఇశ్రాయేల్‌లో గాని ఉంటారు. వాళ్ళు చెప్పిన తేదీలు వీళ్ళు చెయ్యాలి లేక పోతే వీరికి ఫండ్స్ ఆగిపోతాయి. అందుకు తేడాలు వస్తున్నాయి. ప్రతీచోట పరమతండ్రి చిత్తము కన్నా, మానవ ఆధిక్యానికే ప్రాధాన్యత ఇవ్వవలసి వస్తుంది గనుక ఈ బేధాలు. దానికి తగ్గట్టు బోధకుడు, విశ్వాసి అనే తారతమ్యం లేకుండా ప్రతీ పనికిమాలినవాడూ స్వేచ్ఛగా నాలుకలు ఆడిస్తూ, పరమతండ్రి భయం లేకుండగా పుల్‌ఫిట్ ఎక్కడం వలన ఈ సమస్యలు. పదిమంది ఉండరు గాని ఆ 10 మంది బోధకులు గానే ఉంటారు. అందువలన ఈసమస్యలు. ఎవడి యిష్టం వాడిది, విచ్చలవిడితనం, పరమతండ్రి భయంలేకపోవడం మొ॥గు వాటివలన సమస్యలు.

నెలల ఆరంభమందు ప్రార్ధనకు కూడుకోమని ధర్మశాస్త్రంలో ఉంది. న్యూమూన్ అనేది తర్వాత వ్రాయబడింది ఇక్కడ కూడా చాలా దయ్యాలు ఉన్నాయి. ఈ దయ్యాలు డబ్బులిచ్చి ఇలా కన్‌ఫ్యూజన్‌లో ముంచేస్తున్నారు. అందుకే ఈ సమస్యలు పేరులో కన్‌ఫ్యూజన్, షబ్బాతులో కన్‌ఫ్యూజన్, పండుగల తేదీలలో కన్‌ఫ్యూజన్, న్యూమూన్‌లో కన్‌ఫ్యూజన్ అందుకే ఈ సమస్యలు. యషువ మెస్సీయ సమాజములలో సున్నతి గాళ్ళు ఒకటైపు, బలులు అర్పించేవాళ్ళు యింకోటైపు, ఇలా ప్రతీ పనికిమాలిన చండాలపు సిద్ధాంతాలు అనుసరించేవారు / బోధించేవారు ఉన్నారు గనుకనే సమస్యలు.

ఒక విశ్వాసి సంఘంలో గొడవ పడ్డాడట. ఇక సంఘానికి వెళ్ళకుండా ఇంట్లోనే ప్రార్ధన చేసేసుకుంటున్నాను అని చెప్పాడు. అది ఆయన గారి (స్వ) నీతి. మరి ఉద్యోగం కూడా ఇంట్లోనే చేసేసుకోవచ్చును గదా! అది మాత్రం కుదరదు. చీప్ మనుష్యులు, చీప్ మెంటాలిటీస్‌ని ఎక్స్‌పోజ్ చేస్తూ ఉంటారు. సమాజముగా కూడాలని (హెబ్రీ 10:24), కూడి క్రమముగా చేయవలసిన పనులు (1కొరింథీ 14:26,40) చెయ్యాలి గదా! అది ఆజ్ఞకదా! మరి ఈ పరమభక్తుడికి పరమతండ్రి భయం ఉందంటారా?

సహవాసం లేనంతసేపూ ఒకరకంగా ఏడుస్తారు. సహవాసం దొరికాక సమస్యలు సృష్టిస్తూ ఉంటారు. విశ్వాసులు కారండి వీరు పిచాచులు అందుకే సమస్యలు. సహవాసం దూరంగా ఉంటే దూరమైపోయింది అంటారు. పోనీ దగ్గరగా ఉంది అనుకోండి ఏవో సాకులు చెపుతారు. కొంచెం ధనవంతులైతే పాస్టరు మీద పెత్తనాలు చెలాయింపచూస్తారు. స్పెషల్‌గా చూస్తే ఒక బాధ, స్పెషల్‌గా చూడకపోతే వేరొకరకం బాధ. ఏదిఏమైనా బాధకు గురిచేయడమే వీరి సంస్కృతిఏమో? ఏబోధకుడి దగ్గర స్థిరంగా ఉండరు. ఎక్కడి కెళ్ళినా సమస్యలే వీళ్ళకి భక్తికన్నా రాజకీయలు అంటే ఎంతో ఇష్టం. అందువలనే ఈ సమస్యలు.

కొంచెం నీతిగా ఉంటే చాలు ఇక ఇతరుల తప్పులు పట్టాలని, వారిపై హెచ్చించుకోవాలని చూస్తారు. అది కుదరలేదనుకోండి రోడ్డు ఎక్కేస్తారు. అది విశ్వాసుల నీతి. సహోదరులతో ఎలా సర్దుకునిపోవాలో, సమస్య వచ్చినపుడు దానిని ఎలా పరిష్కారం చేసి సమాధాన పర్చాలో తెలియదు గాని, సోల్లు కబుర్లు చెప్పుకుంటూ సోదెగాళ్ళను వేసుకుని తిరుగుతూ ఉంటారు. కొండెగాండ్రై సహోదరుల కొంపలు ముంచుతూ ఉంటారు అందుకే సమస్యలు. ఇవే యషువ మెస్సీయ నామ సమాజములలో ఉన్నాయి. అందుకే సమస్యలు, ఈతేడాలు. ఇక్కడ ఎవడుబడితే వాడే రాజు, ఎవడి యిష్టం వాడిది. న్యాయాది 21:25. వీరంతా సత్యమును యెరిగిన అక్రమస్తులు, స్వేఛ్ఛాపరులు.

**2. యషువ మెస్సీయ నామం వారంటే ధర్మశాస్త్ర ప్రకారంగా నడుచువారంటారు. మరి ధర్మశాస్త్ర ప్రకారం కట్నం తీసుకోవచ్చునా? ఓలి ఇచ్చి పెండ్లి చేసుకోమని ధర్మశాస్త్రం చెపుతుందికదా?**

**జవాబు:-** చాలా మంచి ప్రశ్న అడిగారు. మీరు ఒకపని చేయండి. మీకెంతమంది యషువ మెస్సీయ నామం బోధించువారు తెలుసో వారినందరినీ అడగండి. వారు కట్నం తీసుకుని పెండ్లిచేసుకున్నారా? లేక ఓలి యిచ్చి పెండ్లి చేసుకున్నారా? అని. అలాగే విశ్వాసులను కూడా అడగండి. నాకు తెలిసినంత వరకూ అంత నిజాయితీగా ఉన్న యషువ మెస్సీయ నామ విశ్వాసులను నేను ఇంతవరకూ చూడలేదు. పరిశుద్ధ నామమును ఉచ్చరించడాన్కి, పెదవులపై బోధించడానికే తప్ప వీళ్ళు మిగతా విషయాలకి పనికిరారు. వీళ్ళకన్నా అన్యులే నయ్యం. అన్యులే కట్నాలను అసహ్యించుకుంటున్నారు. సత్యసంబంధులమని చెప్పుకునే వీరు కట్నాలు తీసుకోవడం తప్పేమరి. ధర్మశాస్త్ర ప్రకారం ఓలి యిచ్చి పెండ్లి చేసుకునేవాడే నిజమైన యషువ మెస్సీయ నామం వాడు అవుతాడు.

**3. యషువ అన్నా యెషువ అన్నా ఒకటేనా? అది ఏమీ పెద్దసమస్య కాదా?**

**జవాబు:-** సమస్యకానపుడు ఆ బేధం ఎందుకు? యషువ అంటే యావె రక్షకుడు అని యెషువ అంటే ఏమిటో మీరే చెప్పాలి. అమెరికాకి ఉత్తరాలు వ్రాసే వాటిలో యెషువ అంటారు. బోధచేసినపుడు యషువ అంటారు ఎందుకని? చూడండి న్యాయాధి 12:6 చదవండి. "షి / సి" తేడా ఉదంటారా లేదంటారా? ఇక్కడ మన మాట అవునంటే అవునని, కాదంటే కాదని నిరూపణ అవుతుందా? గ్రహించండి. సమాజ కాపరులు గొర్రెలను కాయు విషయములో సౌమ్యులుగాను, గొర్రెలను దోచుకొనిపోవు తోడేళ్ళు, సింహాల విషయములో శూరులుగాను ఉంటారు. వారికే ఈ విషయాలు తెలుస్తాయి.




Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533 253. E.G.Dt.
and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved.